


ఊరు సముద్రపుటొడ్డున, చీకటి కేకలు పెడుతున్నట్లుంది. గాలి కేకలు పెడుతుంది. చలికాలమైతే—ఇక వాతావరణమంతా రొదపెడుతున్నట్లుంటుంది. పెద్ద పెద్ద ధైర్యవంతులే—ఇల్లు కదలటానికి భయపడతారు.

రంగయ్య ధైర్యవంతుడు కాదు. ఆయన్ని ఎరిగినవాళ్ళు, పిరికివాడనే అనుకునేవాళ్ళు. బలిష్ఠమైన శరీరమైనా లేదు—కనీసం ధైర్యవంతుడుగా కనిపించటానికైనా. సన్నని చిన్నమనిషిమాత్రం. నల్లని సిరా రంగులో, చీకట్లో కలిసిపోయేలా ఉంటాడు. నడక కూడా, పిల్లిలా చడీ చప్పుడూ లేకుండా నడుస్తాడు.

వూరికి ఒక చివర అతని గుడిసెఉంది. దగ్గరగా చెట్లగుంపు. ఒకపక్కన సముద్రపు ఇసుక, రెండోవైపున గట్లమధ్య ప్రవహించే కాలువ. ఆ కాలువనే పైకి పోయినకొద్దీ—ఏది అంటార్లు— దానికిఅటు వైపున ఒక పెంకుటిల్లు—చిన్న స్కూలు బిల్డింగు. ఉప్పు, మత్స్య శాఖల వాళ్ళ ఒకటి రెండు బిల్డింగులు. నిర్మానుష్యమైన బీడు ప్రదేశం.

రాత్రి బాగా పొద్దుపోయింది. రెండు మూడుగంటల్లో దూరాన సముద్రముపైని ఆకాశంలో ఎర్రటి రేఖలు పొడచూపవచ్చు. వూరంతా నిద్ర పోతున్నది. రంగయ్య తన గుడిసె వెనకాల ఓ కోడిని చంపి, దాని ఈకలు అవీ పీకివేసి, ఒక గిన్నెలోవేసి, గుడిసెలోకి వస్తుంటే అతనిభార్య లేచింది.

"ఎక్కడినుంచి వస్తున్నావ్?" అన్నది ఆమె.

"ఎక్కడినుంచి వస్తున్నానేమిటే—అలా ఒకటికివెళ్ళి వస్తున్నాను"

"నాతోకూడా అబద్ధమేనా. వెళ్ళి గంటో రెండు గంటలో అయింది....

"అంటే నీ ఉద్దేశ్యం నేనే ఆడదాని వెనకో పడ్డాననా?"

"అదీ అయితే వూరుకునే దానినేమో! కాని ఈ దొంగతనాలుమటుకు నేను సహించలేను. కోళ్ళో, చేపలో, బియ్యమో, గిన్నెలో ఏవో ఒకటి దొంగిలించటం జరుగుతుంది ఒకొకప్పుడు."

"లేకపోతే ఏం చేయను? ఈ ఊళ్లో బాంకుగాని ఉందా—దోచటానికి. నోరు మూసుకో పిల్లలు లేస్తారు. నువ్వు అర్థం చేసుకోకపోతే, అడ్డంలేచి జాగ్రత్తగా ఉండు. ఈతడవ కనుక ఆ గిన్నెలో కోడిని బయట పారేసావంటే చర్మం వలుస్తాను" అని రంగయ్య భార్యను ఓ పక్కకునెట్టి లోపలికి వెళ్ళాడు. మూలమంచం వాల్చి, పాత చీరె కప్పుకుని పడుకున్నాడు. లోని భార్య పక్క కొచ్చి కూర్చున్నది. పిల్లలు పక్కనే పడుకుని కలల ప్రపంచంలో తిరుగుతున్నారు. "ఉద్యోగం లేకపోతే—దొంగతనం

చేయాలేమిటి?" అతని భార్య అంటున్నది.

"దొంగతనం చెయ్యకపోతే గాలి తిని నీళ్ళు తాగి బతుకుతామా? కడుపు నిండిన వాళ్ళు చెప్పొచ్చు ఎన్ని నీతులైనా—నువ్వూ వేనూనా? చెప్పినట్టు విని నిద్రపో. పొద్దున్నే లేచి కోడిని వండు. పిల్లలు తీసుకు వెళ్తారు స్కూలుకు. బియ్యం ఉన్నాయ్‌గా"

"నువ్వే చూడరాదూ — నన్నడుగుతా వెందుకు?'

"అర్థం చేసుకో—కొవగించి నందువల్ల లాభమేమీలేదు."

రంగయ్య కాళ్ళు సరిగా చాచుకు నిద్ర పోవటానికి ప్రయత్నం చేయటం మొదలు పెట్టాడు. నిద్ర రాలేదు. అలా అని దేన్ని గురించో ఆలోచించటమూ లేదు. ఉండి ఉండి తన పిల్లలవంక చూస్తున్నాడు— ఎవరైనా కోళ్ళను ఎత్తుకెళ్ళినట్టు వాళ్ళని ఎత్తుకెళతారేమో అన్నట్టు.

తెల్లవారినా, రంగయ్య ఆలస్యంగా లేచాడు. రాత్రి సరిగ్గా నిద్ర పట్టలేదు. ముఖం కడుక్కోవ టానికి బయటికివచ్చాడో లేదో—కాలవకట్టపక్కన చాలా మంది గుమికూడి ఉన్నారు. ఎంతమందో వూరంతా తనని చుట్టివేసినట్లనిపించింది రంగయ్యకు. వూరి చౌధురి ఉన్నాడు వాళ్ళల్లో. ఏ కోటయ్య ఇంట్లో తను కోడిని దొంగతనం చేశాడో ఆ కోటయ్య కూడా ఉన్నాడు.

రంగయ్య తల తిరిగింది. పారి పోవా లనుకున్నాడు. అతను ఇంటివైపుకు తిరక్క ముందే కోటయ్య తాటాకుల దడిని నెట్టి వేసి రంగయ్యను గట్టిగా పట్టుకున్నాడు. అతను వణికిపోతున్నాడు. నోట మాటరావటం లేదు. గిన్నెలో పెట్టిన కోడి 'కూ కూ' అని సంతోషాన్ని ప్రకటిస్తున్నట్టు అరవ సాగింది.

కోటయ్య రంగయ్యచేతిని చౌధురి చేతి పట్టుకిచ్చి, గిన్నె అడుగునుంచి కోడిని తియ్యటం మొదలెట్టాడు. కోడియీకలు లేవు. చూడటానికి ఎవరూ తమది అనే ట్టుగాలేదు. కాని దానికాలికున్న ఉంగరం చూస్తూనే కోటయ్య ముఖం సంతోషంతో వికసించింది! 'చూడండి చౌధురిగారూ ఇది నా కోడే—నే చెప్పలేదా? దానికాళ్ళకు ఉంగ రాలున్నై. ఉంగరాలమీద నా పేరు కూడా ఉంది. కావాలంటే మీరు చూడండి!'

రంగయ్యను కోస్తే నెత్తురు లేనట్టుగా ఉంది. ఈకలు పీకాక ఆ కోడి తనదని చెప్పవచ్చనుకున్నాడు. రాత్రి చీకటిలో కోడి కాళ్ళకున్న ఉంగరాలు అతను చూడనే లేదు. ఇదొక కొత్త ఆపద—

కోటయ్యా, చౌధురి అతన్ని వేపచెట్టు దగ్గరకు లాక్కుపోయారు. ఎలా తెలి సిందో ఏమో వూరంతా అక్కడే చేరింది. ఆడా మగా, పిల్లా పాపా, ముసలీ ముతకా అందరూ. కోటయ్య రంగయ్యను ఒకసారి చెంపదెబ్బ కొడితే—ఒకసారి తన్నే వాడు. వూరు పోలీసు స్టేషనుమంచి చాలా దూరానవుంది. న్యాయపరిష్కారం జరగా లంటే—ఆ వూరివాళ్ళే తగిన శిక్ష విధిం చటం రివాజు. కొందరు ఆశ్చర్యపడితే మరికొందరు జాలిపడ్డారు. మరికొందరు నిప్పులు కక్కటం మొదలెట్టారు. "మా కోళ్ళన్నీ ఏమైనయ్యో అనుకున్నాం ఇప్పుడు తెలిసింది. గిన్నెలు కూడా వీడే కాజేసి ఉంటాడు. కొట్టండి వెధవను—" అనేవాళ్ళే ఎక్కువమంది ఉన్నారు.

రంగయ్య ఇంత ఘోరంగా ఎప్పుడూ ఎవ్వరినీ కొట్టలేదు. ఏ పిల్లవాడినీ కొట్ట లేదు.కొట్టటమైతే చాలామందిని కొట్టాడు. మా గట్టిగా దెబ్బలు మటుకుతిన్నాడు. బాగా బాధగాఉన్నా సిగ్గువల్ల ఏడవలేదు.

ఇంకా బాగా దెబ్బలు తగిలాక కొందరు స్త్రీలన్నారు. "వదిలిపెట్టండి పాపం! కొట్టినంతమాత్రాన చచ్చిన కోళ్ళు తిరిగి రావుకదా?"

చౌధురి అన్నాడు. "ఫో! ఈ తడవకు వదిలిపెడుతున్నా. మళ్ళీ ఇలాటి దొంగతనం చేశావంటే వూళ్ళో ఇక బతకవు. చావ కొట్టి చెవులు మూస్తాం" అని రంగ య్యను ఒక తోపుతోసాడు. రంగయ్య కింద పడి మట్టి కరిచాడు. లేచి దుమ్ము దులుపు కుని కుంటుకుంటూ తన ఇంటివైపు మళ్ళాడు. అతని భార్య మొఖాన గుడ్డ కప్పు కుని అతనికి సాయంచేసి లోపలికి తీసుకు వెళ్ళసాగింది. అతని పిల్లలు నలుగురు అటూ యిటూ చూస్తూ కాళ్ళు తొక్కు కుంటూ నడవసాగారు. తమ తండ్రినిర్దోషి అని వాళ్ళు అనుకోవటంలేదు. తండ్రాయె— మరి ఏమంటారు?

రంగయ్య ఇంటికి వెళ్ళి ఒకమూల పడుకున్నాడు. భార్య బయట తాటి చెట్టు చాటున కూర్చుని ఏడవడం మొదలు పెట్టింది. ఏ మొఖం పెట్టుకొని వూరి అడ వాళ్ళ ముందుకు వెళుతుంది?

రంగయ్య మటుకు సిగ్గు పడటం లేదు. కాని దెబ్బల బాధవల్ల మూలుగు తున్నాడు. దొంగతవాలకు దిగినప్పుడే ఈ రోజు ఎప్పుడో ఒకప్పు డొస్తుందని తెలిసిందే. తన భార్యా పిల్లలు ఏడ వటం— అతనికి గొంతు బిగిసినట్లని పించింది.

రంగయ్య వూళ్ళో పేరు ప్రతిష్టలతో చాలాకాలం నుంచి ఉన్న వ్యక్తి. దొంగ అని ఎవరూ ఎప్పుడూ అనుకోలేదు. ఏ వూళ్ళో ఐతే చాలా మంది విరుద్యో గులో అక్కడ సర్కారు నౌకరు రంగయ్య. వూరి చౌధురికే లేని గౌరవం ఒకొకప్పుడు రంగయ్యకు దొరికేది. ఇప్పుడదంతా గతించిన విషయం.

ఒకప్పుడు మత్స్యశాఖలో చౌకీదారు గౌరవమూ, విశాంతులలో జీవితం గడుపుతుండే వాడు. అదృష్ట దేవతకు ఇదంతా నచ్చినట్టు లేదు. ఉద్యోగం పోవట మొకటి, పైపెచ్చు యీ దొంగ తన మొకటి. రంగయ్య మత్స్యశాఖలో చౌకీదారు. అంతకు ముందు అతని తండ్రి కూడా చౌకీదారే. బెస్తవాళ్ళలో, చౌకీదారు ఉద్యోగమైనా— మత్స్యశాఖలో ఉద్యోగం సంపాదించటం గొప్ప విషయం కింద లెక్క. రంగయ్య తన చుట్టాల చేత గౌరవంగా చూడబడే వాడు. ఉద్యోగం పోవటంతో వాళ్ళుకూడా రంగయ్యను చూస్తూనే ముఖం తిప్పేసు కోవటం మొదలెట్టారు. ఇప్పుడు వాడు హడా వుడిగా తిరగటం మొదలెట్టాడు.

ఈ నూరు మూల ప్రశాంతమైన ప్రదేశానికికూడా— ప్రశాంతంగా ఉండటం వల్ల ఆకర్షణ ఉండనే వుంది. సముద్రపు టొడ్డున ఉండటం వల్ల ఆకర్షణీయంగా కూడా ఉంటుంది. ఒక చిన్న బంగాళా ఏకాంతమైన ప్రదేశంలో ఉంది. చాటుగా మాటుగా సుఖం పొందాలంటే ఇంతకన్నా మంచి ప్రదేశం ఎక్కడ దొరుకుతుంది?

ఈ ఏకాంతమైన ప్రదేశంలో లేకపోతే రంగయ్య ఇంకా ఉద్యోగంలోనే ఉండే వాడేమో. నమ్మకంగా తన పిల్లల పోషణ చేసు కుంటుండే వాడే.

ముందు కూడా ఎందరో పెద్ద పెద్ద ఆఫీసర్లు వచ్చి వెళుతుండే వాళ్ళు. వాళ్ళతోబాటు వాళ్ళ సామాన్లు వచ్చేవి, వంటవాడూ వచ్చేవాడు. రంగయ్యకు ఏవిధమైన కష్టమూ ఉండేది కాదు. వాళ్ళ సేవలో రాత్రింబగళ్ళు పడుండే వాడు. ప్రభుత్వపు నౌకరి అంటే— ప్రభుత్వాధికారుల సేవే అనుకున్నట్టు.

* * *

# గంజి-అన్నం

మూడు సంవత్సరాల క్రితం ఒక ఆఫీసరు వచ్చాడు: అంటే రంగయ్యకు ఆపత్తు వచ్చి పడింది. ఇప్పుడు కూడా అతని ఆలోచన రాగానే వణికి పోయే వాడు. పొట్టిగా నల్లగా, వికారంగా, కురూపంతో ఉండేవాడు. ఎంతో కురూపి, లేకివాడు, పిసినిగొట్టు— వయసు మధ్య వయసు—45 —46. ఇక ఎన్ని రకాల కోర్కెలనీ— చేష్టలనీ— భగవంతుడికే తెలియాలి.

ఒకరోజున జీపులో వచ్చాడు, సొంతంగా డ్రయివు చేసుకుంటూ. వింతైన ఆఫీసరు అనుకున్నాడు రంగయ్య. పకడ్ బందయిన మనిషి. అందువల్లే— వేళాపాళా లేకుండా ఒంటరిగా ఇన్స్పెక్షన్‌కు వస్తున్నాడు. తనలోమా కొద్దో గొప్పో లోపాలుండటం వల్ల పరదా తెగి పోతే తనూ ఉపవాసాలు చెయ్య వలసి వస్తుంది గనుక అతన్ని సంతోషపెట్టటానికి రంగయ్య ప్రయత్నం ప్రారంభించాడు. ఆఫీసరు చిన్నవాడే అయినా అతని ధాటికి రంగయ్య చేతులు జోడించాల్సిందే.

ఆఫీసరు కోసం బంగళా ఖాళీగానే ఉంది. కొంచెంసేపు విశ్రాంతి తీసుకుని, నావలో షికారుకు బయలు దేరాడు. చూడటానికి ఎలా ఉన్నా మనిషి మటుకు పరదా పురుషుడల్లేనే ఉంది. అలాటి వాళ్ళని సంతోషపెట్టటం తేలికని రంగయ్యకు తెలుసు. అందుకని రంగయ్యకు ధైర్యం కలిగింది. రంగయ్య నావలో కూర్చుని తెడ్డు వేస్తున్నాడు. ఆఫీసరుతోబాటు తానొక్కడే ఉండటంవల్ల అతనికి సంతోషమనిపించింది.

ఆఫీసరు చాలాసేపు నిశ్శబ్దంగానే ఉన్నాడు. నావ వడ్డుకు దగ్గరగా వస్తుండగా "ఇక్కడ తాగటానికి ఏమీ దొరకదా?" అన్నాడు.

రంగయ్యకు అర్థమైంది! "దొరుకుతుంది కాని— నాటుసరుకు."

"అయితే సరే— తెప్పించు— మరి..."

ఆఫీసరు ఎందుకో సంకోచించాడు.

రంగయ్య ఆఫీసరును సంతోషపెట్టాలనే ఉత్సుకతతో అన్నాడు "చేపలు అవీ తినటానికి అభ్యంతరం లేదుగా?"

"అబ్బే అదేం లేదయ్యా, అన్నీ తింటాను. చేపలూ, మాంసమూ— మరి...." నావను కడుతూ వెనక ఉండక పోతే ఆయన మాటల ఆంతర్యం రంగయ్య గ్రహించే వాడే.

నావ కట్టివేసి తన గుడిసెలోకి వెళ్ళాడు. నాటుసారా సీసా ఒకటి తీసుకుని వినమ్రతతో ఆఫీసరుకి అందించి చేతులు నలుపు కుంటూ ఉండి పోయాడు. ఆ సీసా అతను ఆఫీసర్ల సంతోషం కోసమే అట్టి పెట్టాడు. సీసా యిచ్చి, అతను వంట వండటంలో మునిగి పోయాడు. ఎప్పుడైనా ఆఫీసర్లు వచ్చినప్పుడు వాళ్ళ మంచి చెడ్డలు చూస్తుండే వాడు. వాళ్ళు వెళ్ళేటప్పుడు బోలెడు బక్షీష్ ఇచ్చి వెళ్ళే వాళ్ళు. అందువల్ల అతని సొంత డబ్బు ఖర్చు అయ్యేది కాదు.

సారా నిషా పూది, షికారు కోసమో, ప్రకృతిని పరికించటానికో సముద్రపు టొడ్డున వూళ్ళో నడవటం మొదలు పెట్టాడు. ఆఫీసరు చేతులు వెనక్కి కట్టుకుని చురుకైన చూపులతో అటూ యిటూ చూస్తూ, మెల్లి మెల్లిగా అడుగులు వేస్తున్నాడు. చిరుత పులి వేటకు వెళుతున్నట్లు.

తిరిగి తిరిగి వచ్చి భోజనాలు పూర్తి చేసుకుని పొట్ట రుద్దుకుంటూ "నీ పేరేమిటి?" అన్నాడు.

"నాపేరాండీ?— రంగయ్య"

"సారా యిచ్చావు భోజనమూ పెట్టావు. మరి నాకు నిద్ర తేలిగ్గారాదు."

"విసనకర్రపెట్టి విసరనా? కాళ్ళు పట్టనా?"

"నీ కన్నీ తెలుసనుకున్నాను. ఇంతేనా?"

"అయ్యా—"

"ఇక్కడ ఆటా పాటా చూపే ఆడ వాళ్ళు లేరా?"

"లేరండీ—ఇది బెస్తల బస్తీ. చీకటి పడగానే ప్రజలు పడుకుంటారు. తెల్లవారు జామునేలేచి పనుల్లోకి వెళ్తారు. బీద వాళ్ళం—మేము డాన్సా గీన్సు మొదలెడితే రెండు రోజులు తింటే ఎనిమిది రోజులు పస్తుండాలి."

ఇదివరకెవరూ రంగయ్యను ఇలాటి కోరిక కోరలేదు. వూళ్ళో ముగ్గురు నలుగురు పిల్లలున్నారుకాని వాళ్ళ తంటాలో పడితే వూళ్ళో సంసారం గడపటం కష్టం. పైపెచ్చు యీ ఆఫీసర్లకేమైనా అయితే పైపెచ్చు అదొక తంటా—" రంగయ్య ఆలోచనలో పడ్డాడు. "సరే—అయితేవెళ్ళు" ఆఫీసరు అన్నాడు. రంగయ్య వెళుతుండగానే ఆఫీసరు మళ్ళీ పిలిచాడు.

"ఇదుగో—ఆ రావి చెట్టుకింది యింట్లో అందులో ఒక......" అని పెదవులు తడుపుకోసాగాడు.

"అదాండీ! అది చౌధురిగారిల్లు. ఆయనకో కూతురుంది. మంచిపిల్ల. చౌధురి జోలికి పోవటమే!—ఆయన కూతురి జోలికిపోయి—బ్రతికి బయట పడటం అనేదిలేదు." రంగయ్య ఉన్నది ఉన్నట్లుగా చెప్పాడు.

"అరే! నేనే మడిగాను? ఆ యిల్లెవరిదన్నా నంతే....." అని ఆఫీసరు రంగయ్యను పంపించివేశాడు.

రంగయ్యకు ఈ ఆఫీసరు వ్యవహారమేమీ అర్థం కావటంలేదు. ఇంతకుముందు ఎంతమంది ఆఫీసర్లకో సేవ చేశాడుగాని ఇది కొత్త అనుభవమైంది. ఆఫీసరు కోరికను తీర్చలేకపోయాననే అనే దుఃఖం అతనికి కలుగసాగింది. ఏం రాస్తాడో, ఈ వంశ పారంపర్యంగా వస్తున్న ఉద్యోగం పోతుందేమోనన్న భయం కూడా పట్టుకుంది.

ఆఫీసరు నిద్రపోయాడో లేదో తెలీదు. పొద్దున్నే రంగయ్య వెళ్ళేటప్పటికి గదిలో లేడు. జీపు కూడాలేదు. ఎక్కడికివెళ్ళాడో తెలీదు. ఎందుకు వెళ్ళాడో తెలీదు. కోపం వచ్చిందేమో? రాత్రిపూట నిద్రపోతున్నానని తన మీద రిపోర్టు రాయడుకదా? చౌధురిగాని చంపించ లేదు కదా విషాలో మనిషి ఏం చేయడు గనుక? భగవంతుడా!" అనుకుని రంగయ్య తల గోక్కో సాగాడు.

పగలల్లా అతను ఆలోచనలో పడ్డాడు. ఏదో పోగొట్టుకున్నట్టు తిరగ సాగాడు. కొంతసేపు సముద్రపు టొడ్డుకు వెళితే, కొంతసేపు రోడ్డు మీద చాలా దూరం వరకూ నడిచి వెళ్ళేవాడు. అయినా ఎక్కడా ఆఫీసరు కనుపించనేలేదు. అతని జీపు కనిపించనే లేదు. నిశ్శబ్దంగా ఉన్న ప్రదేశము, ఎవరైనా హత్య చేసినా పోలీసులకు తెలిసేటప్పటికి వారం పడుతుంది.

రంగయ్య ఆలోచన తెగేది కాదు కాని— సాయంత్రం జీపు తిరిగి వచ్చింది. దాన్ని చూస్తూనే రంగయ్య గట్టిగా గాలి పీల్చుకున్నాడు. ఆఫీసరు బతికే ఉన్నాడు. తనవల్ల నేరం ఏమీ జరగ లేదు. ఇక ఏమైనా కానీ — అనుకున్నాడు.

వావల్ల తొప్పేమీ లేదు.—లేకపోతే—ఆయన ఎందుకు తిరిగి వస్తాడు? నేనేం తప్పు చేసాను? ఎవతనీ పంపలేదని కోపగించుకోలేదు గదా? ఎంత సంతోషపెట్టినా— కొద్ది లోపమున్నా ఆఫీసర్లు కోపగించుకుంటారు. ఎంతైనా ఆఫీసర్లు.''

ఆ ఆలోచన రంగయ్యను కాల్చివేస్తుండగానే జీప్ వచ్చి రెస్ట్ హవుస్ ముందు ఆగింది. రంగయ్య సమస్కరిస్తూ నిల్చుండి పోయాడు. బాణంలా వంగి పోయాడు, నమ్రతతో. సంతోషకరమైన విషయమేమిటంటే ఆ వచ్చినది ఆ ఆఫీసరే. ఇంకా సంతోషకరమైన విషయమేమిటంటే ఆయన తనతోబాటు వో పిల్లను కూడా తీసుకొచ్చాడు. ఆపిల్లకు పెద్ద వయసుండదు చక్కగా అలంకరించుకుని, అందంగా ఉంది. రంగయ్య ఆయన ఉద్దేశ్యం గ్రహించ గలడు.

“ఏం నావ తయారుగా ఉందా?” ఆఫీసరు అడిగాడు.

“అయ్యా!”

“వూ—!” ఆ ఆఫీసరు ఆ అమ్మాయి చెయ్యి పట్టుకుని చిరునవ్వు నవ్వుతూ, పెద్ద పెద్ద అడుగులతో నావ వైపు వెళ్లసాగాడు. రంగయ్య వాళ్లకన్నా ముందు పరుగెత్తాడు. వాళ్లు రాక ముందే నావను ఒడ్డుదగ్గరకు లాగాడు.

“నువ్వు రావాల్సిన అవసరం లేదు. నువ్విక్కడే ఉండు” ఆఫీసరు నావలో అడుగు పెడుతూ అన్నాడు. వాళ్లు విశ్రాంతిగా నావలో కూర్చున్నాక “మేము రెండు మూడు గంటల్లో తిరిగి వస్తాం” అప్పటికి భోజనానికి ఏర్పాట్లు చేసి ఉంచు. కోళ్లూ అవీ దొరుకుతాయ్‌గా వూళ్లో— ఏం?”

అతనే కనుక ఆఫీసరు కాకపోతే “ఇక్కడ దొరకని వస్తువును పట్నం నుంచి తెచ్చుకున్నారుగా?” అనే వాడే రంగయ్య.

“అలాగే సాబ్”— అన్నాడు రంగయ్య. ఆఫీసరు తెడ్డు వేస్తూ నావను పోనిచ్చాడు.

నిన్న ఏర్పాటు చేసిన భోజనానికే రంగయ్యకు డబ్బులు దొరక లేదు. ఈ చిన్న నౌకరీ వల్లే తన పెద్ద కుటుంబం గడుస్తున్నది. వూళ్లో కోళ్లుయితే ఉన్నై. కాని వాటి నెవరూ వూరికే యివ్వరు. అతని దగ్గిర పైకం లేదు. ఆఫీసరు ఇవ్వనూ లేదు. ఆయన కోసం భోజనం తయారు చేయకుండాను ఉండ లేడు. ఈ చిన్న విషయమైనా అతనికి పెద్ద సమస్య అయి కూర్చుంది.

చివరకు చౌధురి దగ్గరకు వెళ్లాడు. ఆఫీసరు కోసమని ఒక కోడిని తెచ్చాడు. ఇంటి నుంచి మసాలా, బియ్యమూను. ఆఫీసరు కోసం వంట వండటం మొదలు పెట్టాడు. ఇంట్లో ఉప్పయినా నూరని రంగయ్య వంట వండ సాగాడు. ఆఫీసరు కమ్మంటే స్త్రీగా మారటాని కైనా తయారుగా ఉన్నాడు.

షికారు చేసి ఆఫీసరు ఆపిల్లతో సహా వచ్చాడు. భోజనం తయారుగానే ఉంది. తిని హాయిగా రెస్ట్ హవుస్ ముందు కుర్చీలు వేసుకు వాళ్ళుమాటల్లో పడ్డారు. ఇంకేం కావాలో అని రంగయ్య ఇంకా నిల్చునే ఉన్నాడు.


“సరే, ఇక నువ్వెళ్ళు. మేముండనే ఉన్నాం. నువ్వుండాల్సిన అవసరం లేదు.” అన్నాడు ఆఫీసరు.

రంగయ్య దణ్ణం పెట్టి బయలు దేరాడు ఇంటికి వచ్చేటప్పటికి భార్య పిల్లల మీద విరుచుకు పడింది— తనూ ఆఫీసరు మాదిరిగా ఎవరి మీదో ఒకరి మీద అధికారం చలాయించగల దన్నట్లు. భార్య వడ్డించింది. రంగయ్య తిని సుఖంగా నిద్ర పోయాడు. పొద్దున్నే రెస్ట్‌హవుస్ దగ్గరకు వెళ్లేటప్పటికి జీప్ లేదు. కాని రంగయ్య నిశ్చింతగానే ఉన్నాడు. ఆఫీసరు పద్ధతి ఇప్పుడిప్పుడే అతను అర్థం చేసుకోవటం మొదలెట్టాడు తిరిగి వెళ్ళంటారు. కాని కోడికీ— గీడికీ డబ్బెవరిస్తారు? రెస్ట్ హవుస్ అద్దె ఇచ్చినా ఇవ్వక పోయినా ఆఫీసర్లాయె! రిజిష్టరులో పేరే రాయక పోతేసరి. అద్దె సంగతే రాదు. కాని డబ్బో? మంచి ఆఫీసరే— తింటున్నాడు తిరుగుతున్నాడు'' మనసులోనే రంగయ్య అతన్ని తిట్ట సాగాడు.

ఎవరితోటన్నా అన్నా — అది మళ్లీ ఆఫీసరుకు తెలిస్తే అదొక ప్రమాదం రెస్ట్‌హవుస్ వరండాలోంచి వూరివైపు చూస్తూ ఉండి పోయాడు.

“ఇవాళ తిరిగి రాకపోతే! ఇంట్లో బియ్యం కూడా లేవు. నెలలో ఆఖరి వారం కూడాను. చౌధురి దగ్గర తప్పించి ఎవరి దగ్గర అంత డబ్బుంది, ఇంకో కళ్లకు అప్పు యివ్వటానికి. అడగటం ఎలా? తన పెళ్లాం ఎలాగో— పిల్లలకు అక్కడో ఇక్కడో తీసుకు తినిపిస్తుంది అని అతనికి తెలుసు. తనూ, భార్యా మటుకు పస్తుండాల్సొస్తుంది మరి. ఆఫీసరుకు అన్నం పెడితేచాలు, మాకు గంజి చాలు. తాము ఉపోషమున్నా— ఆఫీసరు సంతోష పడితే చాలు. ఎప్పుడో ఒక రోజు గడిచిన రోజుల్లో ఉన్న ఉపోషాలు మరిచి పోయేలాగా యిస్తారు. అని పూరట చెందాడు.

రెండు మూడు రోజుల తరువాత జీప్ దుమ్ము రేపుతూ మళ్లీ రావటం




''రాత్రి వర్షం ఏదీ పడ్లేదుగా— మరి ఏవిటీ ఈ నీళ్ళు??''

''ఈ సినిమా గొప్ప ట్రాజెడీనట. రాత్రి ఆటకు వచ్చిన జనం కన్నీళ్లని బక్కెట్లతో బయటికి తోడిపోస్తున్నారు!''

రంగయ్యా చూచాడు. కొంచెం భయపడ్డాడు. రెండు మూడురోజుల క్రింద లేగా ఇన్‌స్పెక్షన్ అయింది. ఇప్పుడు మళ్లీ ఆఫీసరు తిరిగి వస్తున్నాడు. ఎంతో ఆలోచించ గలిగాడు కాని ఆఫీసరుకు యీ ఏకాంత ప్రదేశము నచ్చిందని మటుకు వూహించలేక పోయాడు.

జీపు వచ్చింది. రంగయ్యా చేతులు జోడించుకు నిల్చున్నాడు. అదే ఆఫీసరు, కాని వెంట వేరొక పిల్ల ఉంది. ఎవరిని తీసుకొస్తే నాకేం? అని జీపు వెనక వైపు చూడసాగాడు.

తినటానికీ తాగటానికి తీసుకొచ్చుకుంటే చాలు— కాని రంగయ్యకు అక్కడేమీ దొరక లేదు. రంగయ్యకు కష్టమని పించింది. తన ఆకలి తీరే రోజు యింకా రాలేదన్న మాట.

"ఇవాళ నాకు అక్కర్లేదు." ఆఫీసరు అన్నాడు.

"అయ్యా!"

"మేము సముద్రపు టొడ్డునే కూర్చుంటాం. ఇవాళ పౌర్ణమి కదూ?" అని ఆపిల్లను చూపిస్తూ చెప్పాడు ఆఫీసరు.

"అయ్యా!"

"నువు భోజనానికి ఏర్పాట్లు చెయ్యి." ఆఫీసర్ అన్నాడు.

"అలాగే అయ్యా!" రంగయ్య కూడా అన్నాడు.

డబ్బు అడగటానికి అతనికి ధైర్యం చాల లేదు. అక్కడ నిల్చోనూ లేక పోయాడు. బయలు దేరాడు. కాని ఎక్కడి నుంచి భోజనం తెస్తాడు? చౌధురి కూడా రెండు సార్లు రెండు కోళ్లిచ్చాడు— ఎంతవరకు ఇస్తాడు? అసలెందు కివ్వాలి? ఆయనకు ఇతగాడేమీ ఆఫీసరు కాడు. ఎవరినీ అడగనూ లేడు. తన కోడినే తెచ్చాడు. ఇంకొకరింట్లో నుంచి కొంచెం బియ్యమూను. భోజనం తయారు చేశాడు. వాళ్లిద్దరూ సంతోషంగా భోజనం చేశారు.


"వెన్నెలగా ఉంది కదా— ఎవరొస్తారు ఇంటికి పోయి మజా చెయ్యి!" అని ఆఫీసరు అనగానే, ఎంత దయచూపించాడు ఆఫీసరు అనుకొన్నాడు రంగయ్యా. ఆఫీసరుకు అక్కడికి రావటం ఒక అలవాటై పోయింది. సెలవు రోజైతే వచ్చేవాడు. ఒకొకప్పుడు ఇన్‌స్పెక్షన్

# గంజి-అన్నం

పేరుతో వచ్చే వాడు. ఒకొకప్పుడు వూరికే షికారు కన్నట్లు వచ్చే వాడు. నెలకు పది పన్నెండు తడవలు వచ్చేవాడు— ఎప్పుడూ ఎవరో ఒక కొత్త పిల్లతో.

రంగయ్యకు ఇది కొత్త అనుభవం. ఎంతో కుతూహలం కలిగింది. ఒకసారి ఏదో పని మీద పట్నం వెళితే తెలిసింది ఆఫీసరుకు అంత మంచి పేరు లేదని, తిరుగు బోతు అని అందరూ అనుకుంటారని. ప్రపంచ మంతటే ఖర్చూ— ఆయన నెత్తి నున్నదని. అతని చేతుల్లో డబ్బుల్లేక పోవటం. దానివల్ల ఇతరుల కొచ్చిన ఇక్కట్లు కూడా విన్నాడు. తాగుడూ, స్త్రీల మీద ఎంత డబ్బో ఖర్చయి పోతుందిట. ఇక ఒక్క పైసా మిగలదనీ విన్నాడు. అలవాటును వదుల్చుకోనూ లేడుట.

ఏమైనా కానీ రంగయ్యా అతనివల్ల నాశనమై పోతున్నాడు. ఐదారు నెలల బట్టీ ఆయన వస్తూనే ఉన్నాడు. అప్పుడప్పుడు ఏదో పదో ఇస్తూనే ఉన్నాడు కాని ఖర్చు ఎప్పుడూ అంతకన్న ఎక్కువగానే ఉండేది. అప్పుడప్పుడు తన డబ్బు పెడితే మరొకప్పుడు అప్పుతెచ్చేవాడు



కాని ఎంతకాలమని చేయ గలడు? ఆఫీసరుకు ఫిర్యాదు చెయ్యలేదు, ఉద్యోగమూ మాన లేడు. సరుకులు కొనటానికి డబ్బులు దొరకపోతే— రాత్రికి రాత్రి సరుకులు దొంగతనం చేయటం మొదలెట్టాడు. ఆఫీసరు తన దగ్గర పూరికే తీసుకుంటున్నాడు గనుక తనకూ వూళ్లో పూరికే తీసుకొనే అధికారం ఉందన్నాడు. ప్రమాదకరమైన పనేకాని— చాలా తేలిక. రంగయ్య అలా దొంగ అయ్యాడు.

పట్నంలో పిల్లలు దొరకటం తగ్గిపోయుంటుందో, లేక ఆఫీసరు దగ్గర డబ్బులు పోయిందో, వూరి పిల్లతో రంగయ్య చూస్తుండగా మాటలు కలపబోయాడు. క్షణంలో వూళ్లో వాళ్లు వచ్చారు. అదృష్ట మేమంటే అప్పటికే ఆ పిల్ల వెళ్లిపోయింది, కాని ఆఫీసరు రంగయ్యే వెళ్లి వీళ్లతో చెప్పాడని నమ్మాడు.

పది రోజుల్లో రంగయ్య ఉద్యోగం వూడి పోయినట్లు ఉత్తరం వచ్చింది. పట్నం ఆఫీసునుంచి చౌకీదారు పని సరిగా చేయటం లేదని ఆరోపణ కూడా ఉందా ఉత్తరంలో. బీదవాడికి కోపం వస్తే ఎవరి మీద చూపిస్తాడు? ఎంత చూపిస్తాడు. అతను పరుగెత్తి పట్నం వెళ్లాడు. ఆఫీసరు కాళ్ల మీదపడ్డాడు. కాని ఆయన గుండె కరుగ లేదు. తను అక్కడుండగానే రంగయ్య పని వదిలి ఇంటికి వెళ్లాడని ఆఫీసరు అన్నాడు. తన పని మీదే రంగయ్య వెళ్లాడని ఆయన మరిచి పోయి నట్లున్నాడు.

## గంజి-అన్నం

అతన్ని సంతృప్తి పరచటానికి యింత ప్రయత్నం చేస్తే ఆఖరికి నౌకరికే సైతం చేతులు కడుక్కోవలసి వచ్చింది. నౌకరీ ఉన్నా లేక పోయినా కుటుంబం గడవాలి కదా! రాబడి ఉన్నా లేక పోయినా పెళ్లాం పిల్లలను పోషించాలిగా, మరి రంగయ్య దొంగతనం చేయటం నేర్చుకున్నాడు కదా! అతను దొంగతనంచేసి పెళ్లాం— పిల్లలను పోషించ సాగాడు.

రంగయ్య మనసులో ముళ్లలాగా యీ దృశ్యాలు లేవసాగినై. ఇక ఇప్పుడు ఏమౌతుందన్న ఆలోచన కూడా అతని మనసులో రేగింది. ఇక దొంగతనం చేసే మార్గం కూడా మూసివేయ బడింది. ఆ వూహా పోహాల్లో బూచిలాగా ఆఫీసరు బొమ్మ కనుపించింది. అయనకు ఇంకా పెద్ద ఉద్యోగ మొచ్చిందిట. ఇంకాపెద్ద ఆఫీసరయ్యాడుట. నేను దొంగనయి కూడా ఇప్పుడు దొంగగా ఉండటానికి కూడా లేకుండా పోయింది. ఒకసారి దొంగగా నిర్ణయం జరిగాక యీ చిన్న పల్లెలో ఎవరిస్తారు యిక పని? మరి గడవటం ఎలా? అతను పడుకునే ఇదంతా ఆలోచిస్తున్నాడు ఇంతలో అతని భార్య వచ్చి లేపింది.

"ఏంకావాలో అద్దైంది. ఇక ఎంతసేపు పడుకుంటావు వేడి నీళ్లు పెట్టాను. లేచి స్నానం చెయ్యి."


రంగయ్య ఆవలించి చెయ్యి పైకెత్తిన వాడు కాస్తా ఒక్కసారి వెరక్కిలాక్కున్నాడు. చెయ్యంతా నొప్పి పుట్టింది. నొప్పివల్ల ఆయాసపడసాగాడు. కన్నీళ్లు ప్రవహించసాగినై. పక్కనే ఉన్న భార్య కూడా కళ్లనీళ్లు పెట్టుకుంది. ఏవంటుంది? అతనేం వింటాడు గనుకనా?

"చూశావా! ఇకనైనా తెలిసిందా? ఉపోషాలన్నా ఉందాం. వట్టు పెట్టుకో ఇక దొంగతనం చెయ్యనని.

బహుశ, త్వరలోనే యీ సంఘటన "వట్టుపెట్టుకోవటం తేలికే— కాని మరేం తింటారు?"

"అయితే నువ్వు బాగుపడవా?" ఆమె కనుబొమ లెగురవేసి అతనివంక దీర్ఘంగా చూస్తూ అన్నది. అతను పెదవులు తడుపుకుని తల అడ్డంగా తిప్పుతూ "ఉహూ" అన్నాడు. తడిసిన అతని పెదవులు, "నాకు గత్యంతరం లేదు. నా కింకే దారీతోచటం లేదు" అన్నట్లున్నై.

బహుశ, త్వరలోనే యీ సంఘటన మరిచిపోవటం జరిగింది. రంగయ్య తన వూళ్లో మానేసి పొరుగూళ్లల్లో దొంగతనం చెయ్యటం మొదలెట్టాడు. ఎప్పుడూ బియ్యమో, పప్పులో, పెరుగో, కోళ్లో అంతే ఎప్పుడూ పెద్ద దొంగతనం చెయ్యలేదు. అతను దొంగని అందరికీ తెలుసు. చెడ్డపేరు ఏర్పడనే ఏర్పడింది. చెడ్డపేరు రావటం అతనికీ యిష్టంలేదు. కాని ఏం చేసేట్టు? పెళ్లాం ఎన్నో చెప్పింది. కాని అతను బాగు పడడం మటుకు కనపడలేదు.



ఒకరోజు ఇంకో పూరునుంచి ఆలస్యంగావచ్చాడు. అప్పటికి పిల్లలు బడికి వెళ్లిపోయారు. ఏమీ తినకుండా ఆకలి కడుపులతో. ఇంట్లో ఏమైనా ఉంటేగా తినటానికి? రంగయ్య తెచ్చాకనే బియ్యం ఉడికినై. పిల్లలు ఇంటికి రావటానికే వీలులేదు. రంగయ్య భార్య గిన్నెలో అన్నం పెట్టి పిల్లలకిచ్చి రమ్మని పంపింది. అతను చేతులు జాడించుకుంటూ స్కూలుకు వెళ్లాడు. పిల్లలు అన్నాలు తింటున్నారు. తన పిల్లలుమటుకు స్థంభంపట్టుకు నిల్చుని ఎక్కడికో చూస్తున్నారు.

రంగయ్యను చూచి అతనిపిల్లలు దగ్గరకు రాలేదు. ఇతర పిల్లలు మటుకు తింటున్న అన్నాలు వదిలేసి "దొంగ, దొంగొచ్చాడు—లక్ష్మీ మీ నాన్న— మీ దొంగ నాన్న వచ్చాడు. రాముా— మీ దొంగ నాన్న వచ్చాడు" పిల్లలందరూ కలిసి

అతని వెనుక గొడవ చేయసాగారు.

రంగయ్య వాళ్లను గద్దించనూలేడు. అతనేదైనా అంటే రాళ్లతో కొడతారు. అతను తన పిల్లల దగ్గరికి వెళ్లేటప్పటికి వాళ్ల వెనక చాలామంది పిల్లలుచేరారు. వాళ్లు అరవ సాగారు. అతని కూతురు నిల్చుని కన్నీళ్లు కారుస్తున్నది. అతని కొడుకు అతనికి కనపడకుండా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. అమాయకులైన ఆ పిల్లలు తనవల్ల అవమానం భరించ వలసి వచ్చింది. రంగయ్యకు కూడా ఆసంగతి తెలుసు. తను వాళ్లకోసం దొంగతనం చేస్తుంటే—వాళ్లు తన వల్లబాధకు గురి కావలసి వస్తున్నది. పశ్చాత్తాపం కలిగి గిన్నె అక్కడేపెట్టి వెంటనే ఇంటికితిరిగివచ్చాడు.

సాయంత్రం పిల్లలు ఇంటికి వచ్చాక గిన్నెలోచూస్తే పొద్దునపెట్టిన అన్నం ఎలా పెట్టినది అలాగే ఉన్నది.

"ఎందుకు తినలేదు?" తల్లి అడిగింది.

"ఎలా తినం?" దొంగ వస్తువులు ఎలా తినం? అని చెప్పకుండానే రంగయ్య కూతురు చెప్పినట్లయింది. రంగయ్యకు ఆ పిల్లలను కొట్టాలనిపించింది. మరు క్షణం అతనికోపం చల్లబడింది. చౌధురి దెబ్బలు కొట్టి అతనిలో కలిగించలేనిది, భార్య ఎన్నో తడవలు పోరి పోరినా అతను ఏదైతే వదలలేదో, పెద్దపేరు సైతం ఏ అలవాటును తప్పించలేకపోయిందో, అలాటిది నిశ్శబ్దంగా నిల్చున్న ఆ పిల్లలను చూచి ఆ అలవాటును అతను మానివేశాడు.

ఆ రాత్రి అతను విశ్రాంతిగా నిదుర పోయాడు.

మర్నాడు యితర బెస్తవాళ్లతోబాటు సముద్రంలో చేపలు పట్టటానికి బయలు దేరాడు. ప్రక్కనున్నవాళ్లతో, "ఆ నౌక రీకి వెయ్యి దణ్ణాలులు. అది మనిషిని, కాకా రాయుడిగానూ, నిలకడలేని కీలు బొమ్మ గానూ చేస్తుంది. ఆ ఆఫీసరు, ఇతరుల డబ్బుతో మజా చేయుటం నేర్పేవాడు. ఆ దొంగతనానికి వందనాలు. అది కడు పైతే నింపుతుందిగాని గుండెనూ, మన సునూ భగ భగమండుతున్న భట్టీ చేసి వేస్తుంది. వీటన్నిటికన్న యీ వృత్తే ఎంతో నయం. నేనిప్పుడు దొంగను కాదు బెస్తవాడిని.....బెస్తవాడిని" అతను భూవ్యా కాశాలను ఉద్దేశించి సంబోధిస్తున్నట్లు అన్నాడు. ●



MTP-1-P-1-65/66 TL